మెరుగైన వైద్య సేవలందించాలి

మెట్‌పల్లి: మహిళను దవాఖానలో అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్
- ప్రభుత్వ దవాఖాన అభివృద్ధి కమిటీ సభ్యులతో సమావేశం

మెట్‌పల్లి, మార్చి 29: ప్రభుత్వ దవాఖానకు వచ్చే వారికి మెరుగైన వైద్యసేవలందించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ వైద్యాధికారులను ఆదేశించారు. మెట్‌పల్లిలోని సామాజిక వైద్యశాలను శనివారం ఆయన సందర్శించారు. దవాఖాన అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ, దవాఖాన నూతన భవన నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు కేటాయించాలని అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. 2, 3 నెలల్లో పనులు పూర్తయి నూతన భవనం అందుబాటులోకి వస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. టీఎస్‌ఎంఐడీసీ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి దవాఖానలో మందుల కొరత లేకుండా చూడాలని కోరారు. సాధారణ ప్రసవాల సంఖ్య పెంచేందుకు గర్భిణులకు అవగాహన కల్పించాలన్నారు. దవాఖానలో వైద్యుల సంఖ్యను పెంచేందుకు కృషి చేస్తానని చెప్పారు. పేద, మధ్య తరగతి ప్రజలు వైద్యసేవల కోసం ప్రభుత్వ దవాఖానకు రావాలని కోరారు. ఈ సమావేశంలో దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ సాజిద్ అహ్మద్, డాక్టర్ అమరేశ్వర్, మున్సిపల్ కమిషనర్ మోహన్, బీఆర్‌ఎస్ నాయకులు చంద్రశేఖర్‌రావు, ఆకుల ప్రవీణ్, అంగడి పురుషోత్తం, బంగారుకాళ్ల కిశోర్, శ్రీనివాస్, తేజ, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ దవాఖానగా తీర్చిదిద్దడమే లక్ష్యం

కోరుట్ల, మార్చి 29: కోరుట్ల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఉత్తమ దవాఖానగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు. దవాఖానలో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలందించేందుకు అవసరమైన వసతుల కల్పనకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ ఏరియా దవాఖానలో ఎమ్మెల్యే అధ్యక్షతన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. దవాఖానలో చేపట్టాల్సిన పనులు, ఖర్చు చేయాల్సిన నిధులు, ఇతరాత్ర అంశాలపై చర్చించారు. దవాఖాన అభివృద్ధి కోసం పలు ప్రతిపాదనలు ఆమోదించారు. దవాఖానలో మంచినీటి కొరతపై స్పందించిన ఎమ్మెల్యే మిషన్ భగీరథ పైప్‌లైన్ ద్వారా నీరందించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. దవాఖానలో నెలకొన్న సమస్యలపై అసెంబ్లీ బడ్జెట్ సెషన్‌లో ప్రస్తావించినట్లు తెలిపారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల డిమాండ్‌తో త్వరలోనే ప్రభుత్వం కేసీఆర్ కిట్‌ను పేరు మార్చు చేసి అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. అంతకుముందు దవాఖానలో పలువురు వెన్నెముక సంబంధిత వ్యాధిగ్రస్తులను పరీక్షించిన ఎమ్మెల్యే వారికి మందుల చీటీలు రాసి ఇచ్చారు. దవాఖానలో సమస్యలుంటే ఉన్న తన దృష్టికి తీసుకురావాలని, పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో దవాఖాన సూపరింటెండెంట్ సునీతారాణి, మున్సిపల్ కమిషనర్ మారుతీప్రసాద్, ఎంపీడీవో రామకృష్ణ, నాయబ్ తహసీల్దార్ ఫారూఖ్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆడబిడ్డపై విమర్శలు చేయడం సరికాదు

మాట్లాడుతున్న యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు దావ సురేశ్

- బీఆర్‌ఎస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు దావ సురేశ్

జగిత్యాల, మార్చి 29: కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై అసెంబ్లీలో నిలదీసిన ఆడబిడ్డపై బల్మూరి వెంకట్ విమర్శలు చేయడం సరికాదని బీఆర్‌ఎస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు దావ సురేశ్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బల్మూరి వెంకట్ మొదట నీ స్వగ్రామంలో నిజాయితీ నిరూపించుకో అని అన్నారు. మల్యాల మండలం మానాల గ్రామంలో దళితులు, ఇతరుల భూములు ఆక్రమించగా, వారు ఎదురించడంతో బస్సుల్లో ఎన్‌ఎస్‌యూఐ కార్యకర్తలను దింపింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు?. మా భూములు తిరిగి ఇవ్వాలని రైతులు రోడ్డెక్కితే జగిత్యాల ఎమ్మెల్యేతో కలిసి మధ్యవర్తి ద్వారా బేరానికి వచ్చింది వాస్తవమా కాదా అన్నారు.? అదే భూమిని ప్రభుత్వానికి విరాళంగా ఇస్తానని ప్రగల్భాలు పలికావని, నీవు సంపాదించిన భూమి దానం చెయ్యి అని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అసెంబ్లీ సమావేశాల్లో కాంగ్రెస్ హామీలను అమలు చేయాలని నిలదీస్తే విమర్శలు చేయడం సరికాదన్నారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ యువజన విభాగం నాయకులు కల్లూరు హరీశ్, బత్తిని ప్రణయ్, నీలి ప్రతాప్, గంగారెడ్డి, బాలే చందు, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

భార్యను హత్య చేసి.. తాను ఉరేసుకొని

- మల్యాల మండలం లంబాడిపల్లిలో ఘటన

మల్యాల(కొడిమ్యాల), మార్చి 29: భార్యపై అనుమానంతో రోకలి బండతో ఆమె దాడి చేసి చంపేసి, భర్త ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మల్యాల మండలం లంబాడిపల్లిలో జరిగింది. ఎస్‌ఐ నరేశ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. లంబాడిపల్లి గ్రామానికి చెందిన సాదుల రాజవ్వ(54), సాదుల దుర్గయ్య (58) బేడ బుడగ జంగం కులానికి చెందిన వారు. వీరికి 30 ఏండ్ల క్రితం వివాహం కాగా, ఇద్దరు కొడుకులు నవీన్, నితిన్ ఉన్నారు. దుర్గయ్య వృత్తి రీత్యా వివిధ రాష్ట్రాల్లో తిరుగుతూ భిక్షాటన చేసి రెండు మూడు నెలలకొకసారి ఇంటికి వస్తుంటాడు. ఈ క్రమంలో భార్య రాజవ్వపై అనుమానం పెంచుకున్నాడు. పలుమార్లు గొడవలు జరిగాయి. పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీలు కూడా జరిగాయి. శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూలేని సమయంలో భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. ఆగ్రహానికి లోనైన దుర్గయ్య రోకలి బండతో రాజవ్వ తలపై బలంగా కొట్టాడు. ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోయాడు. గమనించిన కుటుంబసభ్యులు జగిత్యాల దవాఖానకు తరలించి చికిత్స అందించగా, అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయింది. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం శనివారం కరీంనగర్ దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. కాగా, దుర్గయ్య శనివారం గ్రామ శివారులోని చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. దుర్గయ్య మృతిపై మామ సాయిలు, రాజవ్వ మృతిపై తమ్ముడు సిరిగిరి తిరుపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

విద్యుత్ సరఫరాను వెంటనే పునరుద్ధరించాం

ధర్మపురి, మార్చి 29: ధర్మపురి పట్టణంలోని దుర్గాకాలనీ వాసులతో ఈనెల 27న సాయంత్రం బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులు సమావేశం నిర్వహించగా, అదే సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడగా సిబ్బంది 10 నిమిషాల్లోనే పునరుద్ధరించారని విద్యుత్ శాఖ ఎస్‌ఈ సాలియా నాయక్ తెలిపారు. మున్సిపల్ ట్రాక్టర్ ఆ ప్రాంతంలోని ఎల్‌టీ స్తంభాన్ని ఢీకొట్టడంతో విరిగి విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిందని పేర్కొన్నారు. ఎల్‌టీ పోల్, 11కేవీ పోల్ సమీపంలోనే ఉన్నాయని, ట్రాక్టర్ ఎల్‌టీ పోల్‌ను ఢీకొట్టడంతో 11కేవీ లైన్ ట్రిప్ అయిందని, ఎల్‌టీ లైన్‌ను తొలగించి 11కేవీ సరఫరాను పునరుద్ధరించినట్లు వివరించారు.

మండలాధ్యక్షుడిగా రవీందర్

రవీందర్‌కు నియామక పత్రం అందజేస్తున్న లక్ష్మీరాజం

కొడిమ్యాల, మార్చి 29: తెలంగాణ అంబేద్కర్ సంఘం మండలాధ్యక్షుడిగా రామకిష్టాపూర్ గ్రామానికి చెందిన ఎలగుర్తి రవీందర్‌ను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా తాండ్రాల పోచయ్య, అధికార ప్రతినిధిగా నేరెళ్ల మహేశ్, ఉపాధ్యక్షులుగా దోమకొండ నర్సయ్య, కడకుంట్ల అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా రామంచ లక్ష్మణ్, సహాయ కార్యదర్శిగా మహేశ్, కొంపెల్లి బాబు, కోశాధికారిగా రమేశ్, ఆర్గనైజర్ సెక్రటరీగా పర్లపల్లి ఆనందం, కార్యవర్గ సభ్యులుగా శివ, పెంట రవి, పెంట లక్ష్మణ్, ఎడపెల్లి ప్రశాంత్, కొలపూరి జగన్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి లక్ష్మీరాజం, ఉపాధ్యక్షుడు బోనగిరి లక్ష్మీనర్సయ్య పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యవర్గం

పెగడపల్లి, మార్చి 29: వెంగళాయిపేట గ్రామంలో శనివారం భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరుగురాల భూమేశ్వర్ తెలిపారు. అధ్యక్షుడిగా సుంకె ప్రకాశ్, ప్రధాన కార్యదర్శిగా తోట గంగయ్య, ఉపాధ్యక్షులుగా రాచర్ల రాజయ్య, శ్రీరాం నర్సయ్య, కోశాధికారిగా తోట జనార్ధన్, సంయుక్త కార్యదర్శులుగా బొల్లం రవి, పాదం రాజు, కార్యవర్గ సభ్యులుగా పోచయ్య, లచ్చయ్య, చంద్రయ్య, లక్ష్మణ్, రాయనర్సయ్య, సత్తన్న, లక్ష్మీరాజం, లచ్చయ్య ఎన్నికైనట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు శనిగరపు ప్రవీణ్, రాచర్ల సురేశ్, ఆత్మకూరి రాజేశం పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన శక్తి గణేశ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

జగిత్యాల రూరల్, మార్చి 29: జిల్లా కేంద్రంలోని శక్తి గణేశ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శనివారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఉగాది సందర్భంగా ఆలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన పంచాంగ శ్రవణం, ఉగాది వితరణ కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.

పారిశుధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలి

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల/జగిత్యాల రూరల్, మార్చి 29: శ్రీరామనవమి, ఉగాది, రంజాన్ పండుగల నేపథ్యంలో పట్టణంలో పారిశుధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అధికారులకు సూచించారు. జగిత్యాలలోని క్యాంపు కార్యాలయంలో శనివారం మున్సిపల్ కమిషనర్, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, నాయకులు అడువాల లక్ష్మణ్, వొద్ది రామ్మోహన్ రావు, జుంబర్తి రాజ్‌కుమార్, టీపీవో శ్రీనివాస్, టీపీఎస్ ప్రవీణ్ పాల్గొన్నారు. అలాగే, ఎమ్మెల్యేను ఆర్టీసీ జగిత్యాల డిపో మేనేజర్ కల్పన, జగిత్యాల అర్బన్ మండల ఎంపీడీవో విజయలక్ష్మి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

పిల్లలతో సహా తల్లి అదృశ్యం

మల్యాల(కొడిమ్యాల), మార్చి 29: మల్యాల మండలం తక్కళ్లపల్లి గ్రామానికి చెందిన దొనకొండ మమత తన ఇద్దరు పిల్లలు శరద్విత, శ్రేయన్స్ అదృశ్యమైనట్లు ఎస్‌ఐ నరేశ్‌కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మమత ఈనెల 23న తన కూతురు శరద్విత, కుమారుడు శ్రేయన్స్‌ను తీసుకొని తన తల్లిగారి ఇల్లు గోపాల్‌రావుపేటకు వెళ్తున్నానని అత్త లచ్చినర్సవ్వకు చెప్పి వెళ్లింది. కాగా, పుట్టింటికి వెళ్లకపోవడంతో శుక్రవారం లచ్చినర్సవ్వ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ నరేశ్ తెలిపారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తాం

మాట్లాడుతున్న గాయత్రి బ్యాంక్ సీఈవో వనమాల శ్రీనివాస్

జగిత్యాల, మార్చి 29: ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తామని గాయత్రి బ్యాంక్ సీఈవో వనమాల శ్రీనివాస్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో 62 బ్రాంచీలతో సేవలందిస్తున్నామని, మరో 15 నూతన బ్రాంచీలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. జగిత్యాలలోని గాయత్రి కో-ఆపరేటివ్ బ్యాంక్ రూ. 1779.15 కోట్ల డిపాజిట్లు, రూ.1339.55 కోట్ల రుణాల నిల్వ, రూ. 3118.70 కోట్ల వ్యాపారాన్ని సాధించి, 7,88,304 మంది ఖాతాదారుల మన్ననలు పొందినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జనరల్ మేనేజర్లు రామ్ సత్యనారాయణ, శ్రీలత, డిప్యూటీ జనరల్ మేనేజర్ కృష్ణా రెడ్డి, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

స్వగ్రామానికి చేరిన వలసజీవి మృతదేహం

మేడిపల్లి, మార్చి 29: మేడిపల్లి మండలం దమ్మన్నపేటకు చెందిన శేరు గంగారాం దుబాయ్‌లో ఈనెల 25న ప్రమాదవశాత్తు ట్యాంకర్ కింద పడి మృతి చెందాడు. గంగారాం మృతదేహాన్ని శనివారం ఇంటికి తీసుకురాగా, కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి.

రేషన్ కార్డులపై ప్రధాని ఫొటో ముద్రించాలి

పెగడపల్లి, మార్చి 29: తెలంగాణ ప్రభుత్వం కొత్తగా అందించే రేషన్ కార్డులపై ప్రధాని నరేంద్ర మోదీ ఫొటోను ముద్రించాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం పేదలకు ఉచితంగా రేషన్ బియ్యం పంపిణీ చేస్తే, రాష్ట్ర ప్రభుత్వం తామే ఇస్తున్నట్లు గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్‌రెడ్డి, అంజన్న, నరేందర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

బాల్య స్నేహితుడికి ఆర్థిక సాయం

జగిత్యాల, మార్చి 29: జిల్లా కేంద్రానికి చెందిన అబ్దుల్ రజాక్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. కాగా, బాల్య మిత్రులు స్థానిక శారద విద్యా నిలయం స్కూల్ 1992-93 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు రూ. 66 వేలు సేకరించి శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాల్య మిత్రులు ఎర్ర రంజిత్, ప్రశాంత్ పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

జగిత్యాల, మార్చి 29: మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని 'దేవి శ్రీ' గార్డెన్స్‌లో శనివారం తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆయన హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్ రామ్మోహన్, కమిషనర్ స్పందన, నాయకులు నాగభూషణం, శ్రీనివాస్, లక్ష్మణ్, అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, నాగయ్య, నవీన్, అమీన్, మొయిన్, మతిన్, సుధాకర్, అనిల్, జగన్, ఆరీఫ్, ప్రభాత్, మహేశ్, శేఖర్, రాజు, రాజ్‌కుమార్, రహీం, చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు అందుబాటులో ఉంచాలి

కోరుట్ల రూరల్, మార్చి 29: నర్సరీలో మొక్కలను అందుబాటులో ఉంచాలని ఎంపీడీవో వొదెల రామకృష్ణ సూచించారు. గుమ్లాపూర్‌లోని నర్సరీని శనివారం ఆయన పరిశీలించారు. మొక్కలకు రోజూ నీళ్లు పట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఉపాధి హామీ కూలీ మృతి

కోరుట్ల రూరల్, మార్చి 29: మండలంలోని నాగులపేట గ్రామానికి చెందిన కుంట లక్ష్మీనర్సు(55) గుండెపోటుతో శుక్రవారం మృతి చెందారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. లక్ష్మీనర్సు తోటి కూలీలతో కలిసి ఉపాధి హామీ పనికి వెళ్లింది. పనులు చేస్తుండగా ఛాతిలో నొప్పి రావడంతో కింద పడిపోయింది. తోటి కూలీలు, ఫీల్డ్ అసిస్టెంట్ వెంటనే కోరుట్ల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. కాగా, లక్ష్మీనర్సు మృతదేహాన్ని ఎంపీడీవో వొదెల రామకృష్ణ, ఎంపీవో కృపాకర్, ఏపీవో మమత పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. శనివారం లక్ష్మీనర్సు అంత్యక్రియలు నిర్వహించినట్లు బంధువులు తెలిపారు.

వేసవి సెలవుల్లో టీచర్ల బదిలీలు చేపట్టాలి

కొడిమ్యాల, మార్చి 29: వేసవి సెలవుల్లో టీచర్ల బదిలీలు చేపట్టాలని పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు బోయిన్‌పల్లి ఆనందరావు పేర్కొన్నారు. తిప్పాయిపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్‌రావు శనివారం ఉద్యోగ విరమణ పొందారు. కాగా, సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయగా ఆయన హాజరై వెంకటేశ్వర్‌రావు దంపతులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జీ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

కరెంట్ షాక్‌తో ఒకరి మృతి

జగిత్యాల రూరల్, మార్చి 29: జగిత్యాల రూరల్ మండలం తిప్పన్నపేట గ్రామానికి చెందిన చింతకుంట రాజనర్సయ్య (64) శనివారం గ్రామ శివారులోని తన పొలం వద్ద ఉన్న శీలం ఒర్రెలో కరెంట్ వైర్‌కు కనెక్షన్ ఇచ్చి చేపలు పట్టాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు తీగ తగిలి షాక్ రావడంతో మృతి చెందాడు. రాజనర్సయ్య కుమారుడు రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

నమస్తే తెలంగాణ
CLASSIFIED

HOUSE FOR SALE
★కమర్షియల్ బిల్డింగ్ అమ్మబడును, కరీంనగర్ విద్యారణ్యపురి రోడ్ నెం-1 లోని ఆర్యన్ హాస్పిటల్ వెనుక బిల్డింగ్ 4 గుంటలు అమ్మబడును. Cont: ఆర్యన్ హాస్పిటల్ నందు సంప్రదించగలరు.
NTK-337565

PLOT FOR SALE
★ఉగాది ఆఫర్: ఫ్రీ ప్లాట్ పొందండి. కేవలం 1,000/- రూపాయలతో 6 లక్షల 150 గజాలు ప్లాట్ పొందండి. బుకింగ్ అమౌంట్: 10,000/- EMI 30 నెలలు. Ph: 9392256585 / 7238916456.
NT-330921-All

LOST
★Boga Rajendraprasad S/o. Manikyam, H.No. 8-90, Avunoor, Mustabad mandal, Rajanna Sircilla Dist. My Passport No. Q509095 Lost by travelling If any one find please Cell. 8978974415.
NTK-00000

CHANGE OF NAME
★I Manda Anuja W/o Manda Sampath (Old Name), H.No. 3-49, Malkapur, Boinapally mandal, Rajanna Sircilla Dist. My Name was changed to Manda Anusha W/o Sampath (New Name)
NTK-00000
★I Mulige Aarvi D/o Mulige Srinivas (Old Name), H.No. 4-107/1, Gopalraopally, Thangallapally mandal, Rajanna Sircilla Dist. My Name was changed to Mulige Hanvitha D/o Mulige Srinivas (New Name)
NTK-00000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

ఆలయాల్లో న్యాయమూర్తుల పూజలు

సారంగాపూర్, మార్చి 29: బీర్‌పూర్‌లోని లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో శనివారం జిల్లా జడ్జి నీలిమా ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారి శేష వస్త్రం, ప్రసాదం అందించి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పెద్ద సంతోష్ కుమారా చార్యులు, మధుసూదనా చార్యులు, ఎస్‌ఐ కుమార స్వామి, జూనియర్ అసిస్టెంట్ రఘు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మారుతీనగర్, మార్చి 28: మెట్‌పల్లి పట్టణంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో జగిత్యాల జిల్లా న్యాయమూర్తి నారాయణ శనివారం స్వామి వారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు మెట్‌పల్లి సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు, జూనియర్ సివిల్ జడ్జి అరుణ్‌కుమార్‌లను పూర్ణ కుంభంతో ఆలయానికి స్వాగతం పలికారు. వేదపండితులు స్వామివారి అక్షింతలతో పాటు తీర్థప్రసాదాలను అందజేయగా ఆలయ అధ్యక్షులు మహాజన్ నర్సింలు న్యాయమూర్తులను శాలువాలతో సత్కరించారు. ఇక్కడ ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు ఉగాది వేడుకలు

జగిత్యాల/మెట్‌పల్లి/ధర్మపురి/కోరుట్ల/జగిత్యాలటౌన్/వెల్గటూర్/పెగడపల్లి/మేడిపల్లి/మారుతీనగర్/, మార్చి 29: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో శనివారం ముందస్తు ఉగాది వేడుకలు నిర్వహించారు. ఉగాది పచ్చడి తయారు చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆయా విద్యా సంస్థల కరస్పాండెంట్లు, ప్రిన్సిపాళ్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హార్వెస్టర్ల యజమానులు, డ్రైవర్లతో సమావేశం

మల్యాల(కొడిమ్యాల), మార్చి 29: మల్యాలలోని రైతు వేదికలో శనివారం మండలంలోని వరి కోత యంత్రాల యజమానులు, డ్రైవర్లతో తహసీల్దార్ మునీందర్, ఏపీఎం రాజయ్య, మండల వ్యవసాయాధికారి చంద్రదీపక్ సమావేశం నిర్వహించారు. పంట పూర్తిగా పక్వానికి వచ్చిన తర్వాతనే కోయాలని, ఆర్పీఎం ఖచ్చితంగా 18 నుంచి 19 ఉండాలని సూచించారు.

జిల్లా స్థాయి సన్నాహక సమావేశం

జగిత్యాల, మార్చి 29: జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం అమలుపై జిల్లా స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశీలకుడు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్, టీపీసీసీ ప్రతినిధి అవేజ్, రుద్ర సంతోష్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, వెంకట స్వామి, నాయకులు పాల్గొన్నారు.

కథలాపూర్/మేడిపల్లి, మార్చి 29: కథలాపూర్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌తో పాటు మేడిపల్లిలోని పీఎన్ఆర్ గార్డెన్‌లో శనివారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం అమలుపై కథలాపూర్, మేడిపల్లి, భీమారం మండలాల కార్యకర్తలతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర సాంస్కృతిక శాఖ చైర్‌పర్సన్ వెన్నెల, విప్ ఆది శ్రీనివాస్, వేములవాడ, సిరిసిల్ల నియోజకవర్గాల పీసీసీ కో-ఆర్డినేటర్ అవేజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ కుమార్, మాజీ జడ్పీటీసీ కుందారపు జలందర్, మాజీ ఎంపీపీ మకిలి ఇస్రాయిల్, కో-ఆర్డినేటర్లు వెలిచాల సత్యనారాయణ, ఉరుమడ్ల నర్సయ్య, పుప్పాల కొమురయ్య, నాయకులు ఏనుగు రమేశ్‌రెడ్డి, సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, ఎండీ అవేజ్, తొట్ల అంజయ్య, పూండ్ర నారాయణరెడ్డి, కాయితి నాగరాజు, వాకిటి రాజారెడ్డి, వంగ మహేశ్, కల్లెడ గంగాధర్, వేముల కృష్ణ, కూన అశోక్, గడ్డం చిన్నారెడ్డి, జవ్వాజి చౌదరి, వంశీ, తదితరులు పాల్గొన్నారు

ఆన్‌లైన్ సేవల్లో అంతరాయం

జగిత్యాల, మార్చి 29: రాజీవ్ యువ వికాస పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు పలు సర్టిఫికెట్లు అవసరం కాగా, మీసేవ సర్వర్‌లో సాంకేతిక లోపం ఏర్పడడంతో అర్జీదారులు ఇబ్బందులు పడుతున్నారు. వరుసగా ఉగాది, రంజాన్ పండుగల సెలవులు రావడంతో పాటు ఏప్రిల్ 5 వరకు రాజీవ్ యువ వికాస పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు గడువు ఉండడంతో ఐదు రోజుల్లో సర్టిఫికెట్లు పొందేందుకు అర్జీదారులు నానా తంటాలు పడుతున్నారు. ప్రభుత్వ యంత్రాంగం స్పందించి సర్టిఫికెట్లు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నీటిశుద్ధి యంత్రం అందజేత

రాయికల్, మార్చి 29: పట్టణంలోని నాగారంలో గల ఆంజనేయస్వామి ఆలయానికి భక్తుడు మాచర్ల హరిదాస్ శనివారం నీటి శుద్ధి యంత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో విక్రమ్ కుమార్ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్, ధర్మకర్తలు ప్రభాకర్, గణేశ్, రాజిరెడ్డి, కల్లెడ రాజు, మణిదీప్, నోముల జ్యోతి, రాజేందర్, అర్చకుడు భరత్ శర్మ, భక్తులు పాల్గొన్నారు.

రెండు గ్రామాల మధ్య సరిహద్దు వివాదం

- రహదారిపై బైఠాయించిన ఇరు గ్రామాల ప్రజలు

సరిహద్దు ప్రాంతంలో ఆందోళన చేస్తున్న ఇరు గ్రామాల ప్రజలు

మల్లాపూర్, మార్చి 29: మండలంలోని నడికుడ-మొగిలిపేట గ్రామాల మధ్య సరిహద్దు వివాదం మొదలైంది. వివరాల్లోకి వెళ్తే.. నడికుడ-మొగిలిపేట గ్రామాల శివారు ప్రాంతంలో సర్వే నంబర్ 447లోని భూములు రెండు గ్రామాల ప్రజలు తమకే చెందుతాయని డిమాండ్ చేస్తూ శనివారం రహదారిపై ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న మెట్‌పల్లి డీఎస్పీ రాములు, ఆర్డీవో శ్రీనివాస్ ఘటనా స్థలానికి వచ్చి ఆందోళనకారులను శాంతింపజేశారు. విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండ పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వీర్‌సింగ్, సీఐలు అనిల్‌కుమార్, సురేశ్‌కుమార్, ఎస్‌ఐలు రాజు, కిరణ్‌కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

రేపు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి సెలవు రద్దు

జగిత్యాల అర్బన్, మార్చి 29: సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు ఈనెల 31న (రంజాన్) సెలవు రద్దు చేస్తూ రాష్ట్ర రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖ కమిషనర్ శనివారం ఉత్తర్వులు జారీ చేసినట్లు జగిత్యాల సబ్ రిజిస్ట్రార్ సుజాత ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్‌ఆర్‌ఎస్ 25 రాయితీ పథకానికి ఈనెల 31 చివరి గడువు ఉన్నందున ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రైతుల డబ్బులు సొంతానికి వాడుకున్న వ్యక్తిపై కేసు

సారంగాపూర్, మార్చి 29: మండలంలోని పోతారం గ్రామానికి చెందిన వొడ్నాల భూమరాజు సారంగాపూర్ సొసైటీ పరిధిలోని పోతారం సెంటర్‌లో గత అక్టోబర్ ఒకటి నుంచి డిసెంబర్ 31 వరకు తాత్కాలిక ట్యాబ్ ఆపరేటర్‌గా పనిచేశాడు. సొసైటీ సభ్యులకు తెలియకుండా 11 మంది రైతులకు సంబంధించిన 292 క్వింటాళ్ల వరి ధాన్యం డబ్బులు రూ. 6,78,368 సొంతానికి వాడుకున్నాడు. సారంగాపూర్ సొసైటీ చైర్మన్ ఏలేటి నర్సింహా రెడ్డి శనివారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ దత్తాద్రి పేర్కొన్నారు.

ఫిల్టర్ బెడ్ మరమ్మతుల పరిశీలన

జగిత్యాల రూరల్, మార్చి 29: పొలాస గ్రామంలో ఫిల్టర్ బెడ్ మరమ్మతులను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి శనివారం పరిశీలించారు. ఆయన వెంట నాయకులు గాజంగి నందయ్య, జున్ను రాజేందర్, శ్రీరాముల గంగాధర్, చంద రాధాకిషన్, శ్రీనివాస్ రెడ్డి, స్వామిరెడ్డి, విజయ్, సందీప్, మధు, వేణు, శంకరయ్య, వెంకటేశ్, షాహిద్, లక్ష్మణ్, తదితరులున్నారు.

ఉద్యోగ విరమణ పోలీసులకు సత్కారం

జగిత్యాల కలెక్టరేట్, మార్చి 29: ఉద్యోగ విరమణ పొందిన ఎస్‌ఐ మన్సూర్ ఖాన్, హెడ్‌కానిస్టేబుల్ గంగరాజంను అడిషనల్ ఎస్పీ భీంరావు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో శనివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్ఐ వేణు, తదితరులు పాల్గొన్నారు.


ఉద్యోగ విరమణ పొందిన పోలీసులను సన్మానిస్తున్న అడిషనల్ ఎస్పీ

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

సారంగాపూర్, మార్చి 29: బీర్‌పూర్ మండలం కండ్లపల్లి గ్రామ శివారులోని ఒడ్డెరకాలనీలో శనివారం సీసీ రోడ్డు పనులను స్థానిక నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పర్వతం రమేశ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఉగాది కవి సమ్మేళనం

కోరుట్ల, మార్చి 29: పట్టణంలోని సీ ప్రభాకర్ భవనంలో స్వేచ్ఛ సాహిత్య, సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉగాది కవి సమ్మేళనం నిర్వహించారు. పట్టణానికి చెందిన కవులు, రచయితలు, కళాకారులను నిర్వాహకులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు రాస భూమయ్య, కార్యదర్శి రుద్ర నాగరాజు, కవులు చిన్న రాజన్న, మనోహరచారి, పవన్‌కుమార్, రామకృష్ణ శాస్త్రి, కవిత, తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో నివాళి

మారుతీనగర్, మార్చి 29: మెట్‌పల్లి పట్టణంలోని అంబేద్కర్ పార్కు వద్ద పాస్టర్ ప్రవీణ్ పగడాల ఆత్మకు శాంతి చేకూరాలని నియోజకవర్గంలోని పాస్టర్లు శుక్రవారం రాత్రి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు సామ్యేల్ నాయక్, సతీశ్, మెంగు, గౌతమ్, జాకబ్ కిరణ్, గిద్యోను, రాజా, తదితరులు పాల్గొన్నారు.

పౌరహక్కుల దినోత్సవం

పెగడపల్లి/కోరుట్ల రూరల్/, మార్చి 29: పెగడపల్లి మండలం నర్సింహునిపేట, కోరుట్ల మండలం గుమ్లాపూర్, రాయికల్ మండలం చెర్లకొండాపూర్ గ్రామాల్లో శనివారం అధికారులు పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో వొదెల రామకృష్ణ, తహసీల్దార్ ఎండీ ఖయ్యుమ్, ఎంపీవో మహేందర్, ఆర్ఐలు జమున, అమీర్‌సమద్, హెడ్ కానిస్టేబుల్ రవీందర్, కార్యదర్శులు పద్మ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

కథలాపూర్, మార్చి 29: మండల కేంద్రంలోని రామాలయంలో నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఇట్టెడి సంజీవ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా తిక్క గంగారెడ్డి, కోశాధికారిగా తీపిరెడ్డి శ్రీకాంత్, డైరెక్టర్లుగా గాండ్ల సాయి, కళ్యాణ్, పంబాల లక్ష్మణ్ ఎన్నికయ్యారు.

ఇఫ్తార్ విందు

కొడిమ్యాల, మార్చి 29: మండల కేంద్రంలోని మసీద్‌లో శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మతసామరస్యానికి ప్రతీక రంజాన్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఆర్ఐ కరుణాకర్, నాయకులు చిలువేరి నారాయణగౌడ్, మేన్నేని రాజనర్సింగరావు, గడ్డం జీవన్‌రెడ్డి, పిడుగు ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.